## నేడు భైంసాలో సెమినార్

భైంసా, జనవరి 8 : గోపాల్ రావు పటేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హిందీ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ స్థాయి సెమినార్ నిర్వహించనున్నామని ప్రిన్సిపాల్ సుధాకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సెమినార్‌కు వివిధ రాష్ట్రాల నుంచి రీసర్చ్ స్కాలర్స్, ప్రొపెసర్లు, అకాడమిషియన్లు తదితరులు హాజరుకానున్నారని పేర్కొన్నారు. అలాగే హిందీ భాషా మేధావులు, విద్యార్థులు పెద్ద మొత్తంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## రేపు సర్పంచుల సమావేశం

నిర్మల్ టౌన్, జనవరి 8 : తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో ఈ నెల 10న హైదరాబాద్‌లో సమావేశం నిర్వహిస్తున్నట్లు సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు భూమన్నయాదవ్, జిల్లా అధ్యక్షుడు టీ వినోద్ తెలిపారు. హైదరాబాద్‌లోని సోమాజిగూడలో నిర్వహించే ఈ సమావేశానికి ప్రొఫెసర్ కోదండరాం, అరగోపాల్, పీసీసీ అధ్యక్షుడు మల్లురవి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ఉమ్మడి జిల్లాలోని సర్పంచులందరూ హాజరుకావాలని కోరారు.

**PUBLIC NOTICE**

All the general public here by informed that **Anwar Hussain S/o. Liyaqat Hussian,** Occ: Business, R/o.H.No.3-1-36, Bangala galli - Bhainsa, Dist. Nirmal intended to deposit his title deeds of the over the property of the open plot nos.1 & 2 in Sy.No. 458, admeasuring 1664 Sq.feet =184.88 Sq.yards=154.58 sq.meters situated at Bhainsa, under limits of municipality Bhainsa, Dist. Nirmal, Telangana State which is bounded by East: 150' wide road, West: agriculture land of Dr.Navab MA Kaleem, North: open place of N.Prabhakar and South: Open place of N.Prabhakar. At present **Anwar Hussain S/o. Liyaqat Hussain** is intended to create **EQUITABLE MORT GAGE** in favour of M/s. Shriram Finance Ltd., Branch: Nirmal for the purpose of small & Medium Enterprises loan.

As such if any person or persons have any interest or any other right or title over the said property can furnish their objections if any, for the said creation of mortgage, and if they have any claims with regard to title and have any documents related to the said property also can file and furnish the same at my office within a week days time from the publication of this notice. if any objections pertains to the said property raised after the said stipulated time, shall not be entertained and considered.

Hence this notice.

**Sd/- J.Krishna Mohan Rao,** MA.LLB, Advocate
Shastrinagar South, Nirmal - 504106
Cell No.9959298938



పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గడ్డిగారి విఠల్ రెడ్డి, తదితరులు

# విద్యార్థులు లక్ష్యంతో ముందుకెళ్లాలి

భైంసా, జనవరి 8 : విద్యార్థులు ఒక లక్ష్యంతో ముందుకెళ్లాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే గడ్డిగారి విఠల్ రెడ్డి, ఇంపాక్ట్ సంస్థ సభ్యులు జగన్ గురూజీ అన్నారు. పట్టణంలోని ఎన్ఆర్ గార్డెన్‌లో సోమవారం ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసం అనే అంశంపై పదోతరగతి, ఇంటర్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. ఇందులో ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్, సినిమా ఆర్టిస్ట్ ప్రదీప్, సాయినాథ్, గంగాధర్, శివలింగం, భూమన్న యాదవ్, వాడేకర్ లక్ష్మణ్, వైద్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రామయ్య అక్షింతల ఊరేగింపు

తానూర్, జనవరి 8 : మండలంలోని ఝరి(బీ) గ్రామంలో సోమవారం హనుమాన్ ఆలయం నుంచి మహాదేవ్ ఆలయం వరకు అయోధ్య రామయ్య అక్షింతలను ఊరేగించి, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిణి సభ్యులు లవల్యాడ్ అవదుత్, గుర్ల యోగేశ్, గొడుగు నగేశ్, గజ్జుపటేల్, విశ్వనాథ్‌పటేల్, గంగాధర్, నరేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

దస్తురాబాద్, జనవరి 8 : మండలంలోని రాంపూర్‌తో పాటు, పలు గ్రామాల్లో రాములోరి అక్షింతలను ఇంటింటా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

దిలావర్‌పూర్, జనవరి 8 : మండలంలోని న్యూ లోలం, కాల్వ గ్రామాల్లో అక్షింతలను ఊరేగించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఇంటింటా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మంద మల్లేశ్, ఒడ్నం కృష్ణ, రమణ, నర్సయ్య, ఉదయ్ గౌడ్, నరేందర్, కాల్వ ఆలయ మాజీ చైర్మన్ ఇప్ప నర్సారెడ్డి, ఆడెపు శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

భైంసాటౌన్, జనవరి 8 : మండలంలోని సుంక్లి గ్రామంలో అక్షింతల శోభాయాత్ర నిర్వహించారు. ఇంటింటికీ పంపిణీ చేశారు.



భైంసా టౌన్ : అక్షింతల శోభాయాత్రలో పాల్గొన్న సుంక్లి గ్రామ యువకులు

## 10 జీపీఏ దిశగా కసరత్తు

కుభీర్, జనవరి 8 : పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలోల 10 జీపీఏ సాధించే దిశగా ఉపాధ్యాయులు కసరత్తు చేస్తున్నారని డీఈవో రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. కుభీర్ కేజీబీవీతో పాటు జడ్పీ హైస్కూల్‌ను సోమవారం ఆయన సందర్శించారు. పదో తరగతి విద్యార్థుల్లో ఒత్తిడిని దూరం చేసేందుకు అభ్యాస దీపికలను అందించిట్లు తెలిపారు. వెనుకబడిన వారిని ప్రోత్సహించేందుకు రివ్యూల, స్లిప్, సైకిల్ టెస్ట్‌లతో పాటు సీపీటీ పరీక్షలు ఎప్పటికప్పుడు నిర్వహించాలని ఎస్వోను ఆదేశించారు. అంతకుముందు ఆయన ఎంపీడీవో కార్యాలయంలో అభయహస్తం దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదును పరిశీలించారు. డీఈవో వెంట మండల ప్రత్యేకాధికారి హన్మాండ్లు, తహసీల్దార్ సోము, ఎస్వో వాణి, ఏసీజీ సిద్ధ పద్మ, సీఆర్పీలు బాలేరావు గంగాధర్ తదితరులు ఉన్నారు.

# పనుల్లో అలసత్వం వహిస్తే చర్యలు

- అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్
- పెంబి, తాటిగూడలో పర్యటన
- తాటిగూడ జీపీ భవనం పనుల పరిశీలన

పెంబి, జనవరి 8 : అభివృద్ధి పనుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులకు సూచించారు. మండల కేంద్రంతో పాటు తాటిగూడ గ్రామంలో సోమవారం ఆయన పర్యటించారు. ఎంపీడీవో కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. ప్రజా పాలన డాటా ఎంట్రీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. తాటిగూడలో నూతనంగా నిర్మిస్తున్న పంచాయతీ భవనం బేస్మెంట్ నాణ్యతా లోపంతో వారం క్రితం కూలిపోయింది. కాగా, పనులను పరిశీలించారు. భవన నిర్మాణ పనులపై నివేదిక తయారుచేసి, పంపించాలని పంచాయతీరాజ్ డీఈ శంకరయ్యను ఆదేశించారు. ఎంపీడీవో కార్యాలయంలో పెంబి మండల ప్రొఫైల్‌లోని తప్పుడు వివరాలు చూపించడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం తాటిగూడలో ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సిగ్నల్ టవర్ ఏర్పాటు చేయాలని, పస్పుల వంతెనను పునరుద్ధరించాలని, ఆర్టీసీ బస్సును పుల్గంపాండ్రి గ్రామం వరకు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు ఆయనను కోరారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అదనపు కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మణ్, ఎంపీడీవో సుధాకర్, ఎస్ఐ రజనీకాంత్, సర్పంచ్ తానాజీ తదితరులు పాల్గొన్నారు.



తాటిగూడలో కూలిపోయిన పంచాయతీ భవన బేస్మెంట్‌ను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

# పెండింగ్ కేసులు త్వరగా పూర్తి చేయాలి



మాట్లాడుతున్న ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్

భైంసా, జనవరి 8 : పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తిచేయాలని ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్ అన్నారు. పట్టణంలోని ఏఎస్పీ కార్యాలయంలో సోమవారం డివిజన్ పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రౌడీ షీటర్లపై నిఘా ఉంచాలని, దొంగతనాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. సైబర్ నేరాల గురించి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, పెండింగ్ చలాన్ల డిస్కౌంట్ ద్వారా అన్ని చెల్లించేలా చూడాలని తెలిపారు. తప్పించుకొని తిరిగే నేరస్తులపై నిఘా ఉంచి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. ఇందులో సీఐలు ఎల్ శీను, నైలు, వినోద్, ఎస్ఐలు తదితరులు ఉన్నారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యం

నిర్మల్ చైన్‌గేట్, జనవరి 8 : బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యమని సీడబ్ల్యూసీ చైర్మన్ వహీద్ అన్నారు. నిర్మల్ పట్టణంలోని కార్యాలయంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బాల కార్మికులను గుర్తించి వారికి విముక్తి కలిగించేందుకు యేటా జనవరిలో ఆపరేషన్ స్మైల్, జూలైలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. పదో విడుత జనవరి ఒకటి నుంచి జిల్లాలో ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం ప్రారంభమైందన్నారు. జిల్లాలో శిశు సంక్షేమ శాఖ, పోలీసు, బాలల సంరక్షణ విభాగం, కార్మిక శాఖ అధికారులతో బృందాలుగా ఏర్పడి ఈ నెల 31 వరకు పని ప్రదేశాల్లో బాల కార్మికులను గుర్తించడం జరుగుతుందన్నారు. బాల కార్మికులు, అనాథ పిల్లలను కేజీబీవీ, తదితర పాఠశాలల్లో చేర్పించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు జన్ను అనిల్, శ్రీలత, డీసీపీవో మురళి, కౌన్సిలర్ శైలజ, మమత, లక్ష్మణ్, నరేందర్, చైల్డ్ లైన్ సిబ్బంది ఉన్నారు.



మాట్లాడుతున్న సీడబ్ల్యూసీ చైర్మన్ వహీద్

## దరఖాస్తుల కంప్యూటరీకరణ

కుంటాల, జనవరి 8 : ప్రజాపాలన కార్యక్రమం కింద స్వీకరించిన అభయహస్తం దరఖాస్తుల కంప్యూటరీకరణ ప్రక్రియ వేగవంతంగా సాగుతోంది. అభయ హస్తం దరఖాస్తులు 8209 రాగా, జనరల్ దరఖాస్తులు 1768 వచ్చాయని అధికారులు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సంక్రాంతి పండుగలోగా డేటా ఎంట్రీ పూర్తి చేసే లక్ష్యంతో ఆపరేటర్లు, పంచాయతీ సెక్రెటరీలు, వీఆర్ఏలు ముందుకెళ్తున్నారు. సోమవారం మండల ప్రత్యేకాధికారి మసాన్ రావు, తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్ కంప్యూటరీకరణ జరుగుతున్న తీరును పరిశీలించారు. ఎంపీడీవో దేవేందర్ రెడ్డి, ఎంపీవో రహీం కూడా ఉన్నారు.

## నేర చరితులపై నిరంతర నిఘా

కుంటాల, జనవరి 8 : నేర చరితులపై నిరంతరం నిఘా ఉంటుందని, నేర ప్రవృత్తిని వీడాలని నిర్మల్ జిల్లా భైంసా రూరల్ సీఐ నైలు సూచించారు. కుంటాల పోలీస్ స్టేషన్ పరిధిలోని పాత నేరస్తులకు సోమవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నేర చరితులు తమ ప్రవర్తనలో మార్పు తెచ్చుకోవాలని తెలిపారు. ప్రతిరోజు కౌన్సెలింగ్‌కు తప్పనిసరిగా హాజరుకావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ హన్మండ్లు, ఏఎస్ఐలు దేవరావ్, రాందాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ నమోదులో వేగం పెంచాలి..

దస్తురాబాద్, జనవరి 8 : ప్రజాపాలనలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఐదు గ్యారెంటీల దరఖాస్తులలోని వివరాలను వేగవంతంగా ఆన్‌లైన్ చేయాలని పంచాయతీ కార్యదర్శులు, డాటా ఎంట్రీ ఆపరేటర్లకు ఎంపీడీవో విజయ్ భాస్కర్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని ఆశ్రమ బాలికల పాఠశాలలో ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించి, పలు సూచనలు చేశారు. తప్పులు లేకుండా వివరాలను నమోదు చేయాలని పేర్కొన్నారు. ఈనెల 12వ తేదీ లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన వెంట ఎంపీవో అనిల్ కుమార్ ఉన్నారు.

## కొనసాగుతున్న ఆన్‌లైన్ ప్రక్రియ

ఖానాపూర్ టౌన్, జనవరి 8 : ప్రజాపాలనలో భాగంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, పొరపాట్లు లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో ఆపరేటర్లు ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ చేపట్టారు. మున్సిపాలిటీలో 5,969 దరఖాస్తులు వచ్చినట్లు కమిషనర్ తెలిపారు. సకాలంలో దరఖాస్తులను ఆన్‌లైన్ చేస్తామని తెలిపారు.

## పంటకోత ప్రయోగం

లక్ష్మణచాంద, జనవరి 8 : మండలంలోని పీచర గ్రామంలో సోమవారం వేరుశనగ పంటకోత ప్రయోగాన్ని ఏఈవో పవిత్ర నిర్వహించారు. రైతు అల్లె రాజేశ్వర్ తన పంట చేనులో వేరుశనగ పరిశీలించగా, ఎకరానికి 14 నుంచి 15 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అంచనావేశారు. అలాగే మండలంలోని లక్ష్మణచాందలో పంటల నమోదు కార్యక్రమాన్ని ఏఈవో ఉమామహేశ్వరీ నిర్వహించారు. ఆయా కార్యక్రమాలను మండల వ్యవసాయాధికారి ప్రవీణ్ కుమార్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పీచర సర్పంచ్ బుర్రి లత, ఎంపీటీసీ రాజేశ్వర్, నాయకులు బుర్రి భూమేశ్, ఎంపీఎస్‌వో నరేశ్, రైతులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ
CLASSIFIED

**CHANGE OF NAME**

By this deed I, the undersigned **KUMMARI MUTHYAM S/o. KANUGULA GANGANNA** R/o. H.No.2-48/112, Pakpatla (V). Soan (M) Nirmal (Dist) 504105 have Changed my name to **KANUGULA MUTHYAM S/o. KANUGULA GANGANNA** for all purposes.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

## సీఎంఆర్‌పై ఆదేశాలు

నిర్మల్ టౌన్, జనవరి 8 : ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుల కంప్యూటరీకరణ.. వానకాలం, యాసంగి పంటలకు సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైస్(సీఎంఆర్)పై తీసుకోవాల్సిన చర్యలపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారిలు జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిశోర్‌కుమార్, డీఎం శ్రీకళ పాల్గొన్నారు.

## బాక్సింగ్ అసోసియేషన్ సెక్రటరీగా స్వామి

నిర్మల్ అర్బన్, జనవరి 8 : నిర్మల్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ సెక్రటరీగా చందుల స్వామి సోమవారం రాష్ట్ర బాక్సింగ్ అసోసియేషన్ సెక్రటరీ రవీందర్ నుంచి నియామక పత్రాన్ని అందుకున్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో చందుల స్వామిని ఎంపిక చేశారు. త్వరలో జిల్లాలోని 19 మండలాల్లో బాక్సింగ్ శిక్షణ తరగతులను ఏర్పాటు చేసి, ప్రతీ మండలంలో కమిటీలను నియమించి బాక్సింగ్ అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ సెక్రటరీ శేఖర్ తదితరులున్నారు.

## ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగిస్తే చర్యలు

నిర్మల్ అర్బన్, జనవరి 8 : నిర్మల్ పట్టణంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ ఎస్ఐ రావుల దేవేందర్ అన్నారు. నిర్మల్ డీఎస్పీ గంగారెడ్డి ఆదేశాల మేరకు పట్టణ సీఐ పురుషోత్తం సూచనల మేరకు పట్టణంలోని ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగే ప్రదేశాల్లో రోడ్లపై వ్యాపారం నిర్వహిస్తున్న వీధి వ్యాపారులపై కొరఢా ఝులిపించారు. న్యూసెన్స్ యాక్ట్ కింద వారి సామన్లను తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వారికి అవగాహన కల్పించారు. పట్టణంలో రోడ్లను ఆక్రమించుకొని వ్యాపారం చేయవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ రాజశేఖర్, ఏఎస్ఐ వర్మ, సిబ్బంది తదితరులున్నారు.

## రక్తహీనతపై అవగాహన

కడెం, జనవరి 8 : బేటీ బచావో, బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఉడుంపూర్ గ్రామంలో సోమవారం మహిళా సాధికారిత కేంద్రం ఆధ్వర్యంలో రక్తహీనతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎనిమియా సే నిర్మల్ ముక్త్ కార్యక్రమంలో భాగంగా గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. పౌష్టికాహారం తీసుకోవాలని, రక్తహీనతను అధిగమించవచ్చని తెలిపారు. నిత్యం తీసుకునే ఆహారంతో పండ్లు, కూరగాయాలకు అధిక ప్రాధాన్యమివ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మిషన్ శక్తి జెండర్ ప్రత్యేకాధికారి జ్యోతి, సర్పంచ్ కుర్ర లక్ష్మి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాధ, హెల్త్ సూపర్‌వైజర్ ప్రేమలత, సిబ్బంది మౌనిక, శైలజ, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు తదితరులున్నారు.

## హాజరు శాతాన్ని పెంచాలి

కుభీర్, జనవరి 8 : అంగన్‌వాడీలకు వచ్చే చిన్నారుల హాజరు శాతాన్ని పెంచడంతో పాటు, వారు మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండేందుకు పోషకాహారం అందించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కవిత సూచించారు. కుభీర్‌లోని ఒకటో నంబర్ అంగన్‌వాడీ కేంద్రాన్ని సోమవారం ఆమె పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. గర్భిణులు, బాలింతలు కేంద్రంలోనే భోజనం చేయాలన్నారు. పరిసరాలతో పాటు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. ఇక్కడ టీచర్ సత్యశీల ఉన్నారు.

## పెండింగ్ బిల్లులు చెల్లించాలి

నిర్మల్ టౌన్, జనవరి 8 : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ వేతనాలు, బిల్లులను చెల్లించాలని వారు కోరారు. ఈ మేరకు సీఐటీయూ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం అదనపు కలెక్టర్ ఫైజన్ అహ్మద్‌కు వినతిపత్రం అందించారు. పాఠశాలలు ప్రారంభమై ఐదు నెలలు గడుస్తున్నా మధ్యాహ్న భోజన బిల్లులు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోజురోజుకు కూరగాయల ధరలు, నిత్యావసర ధరలు పెరిగిపోతున్నాయని పేర్కొన్నారు. బిల్లులు రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. నాయకులు సురేశ్, భారతిబాయి, రాధ, లక్ష్మి, లత, లింగవ్వ, పోశవ్వ తదితరులున్నారు.

# చైతన్యంతోనే మానవ అక్రమ రవాణా నిర్మూలన

ఖానాపూర్ టౌన్, జనవరి 8 : సమాజంలో చైతన్యంతోనే మానవ అక్రమ రవాణను నిర్మూలించవచ్చని సీడీపీవో సరిత, ప్రజ్వల కో–ఆర్డినేటర్ శ్రావ్య శృతి అన్నారు. రెండు రోజుల శిక్షణలో భాగంగా సోమవారం పట్టణంలోని పీఆర్టీయూ భవన్‌లో ప్రజ్వల ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లకు మానవ అక్రమ రవాణా, చట్టాలపై అవగాహన కల్పించారు. బాధితులుగా మారిన వారిని సమాజంలో ప్రజ్వల వంటి సంస్థలు చేరదీసి, గౌరవ ప్రదమైన జీవితం కల్పించడం సంతోషకరమైన విషయమని కొనియాడారు. అంగన్‌వాడీ టీచర్లకు లఘు చిత్రం ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు ఏ శ్రీలత, ఏ నిర్మల, శ్యామల, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# ఎరువుల కొరత లేకుండా చూస్తాం

దిలావర్‌పూర్ జనవరి 8 : ఈ యాసంగి సాగుకు కావల్సిన అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఎరువుల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని డీఏవో అంజి ప్రసాద్ తెలిపారు. సోమవారం గుండంపల్లి గ్రామంలోని శ్రీసాయి ఏజెన్సీస్‌ను ఆయన పరిశీలించారు. అనంతరం గోదాంకు వెళ్లి స్టాక్ వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ యాసంగి పంటలైన మక్క, వరివంటి పంటలకు కావాల్సిన ఎరువులు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ఎరువుల కొరత సృష్టించి ఎక్కువ ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏవో స్రవంతి, శ్రీసాయి ఏజెన్సీస్ యాజమాని ముత్యంరెడ్డి ఉన్నారు.



గుండంపల్లిలోని ఎరువుల గోదాం పరిశీలిస్తున్న డీఈవో

# షీ టీం సేవలపై అవగాహన కల్పిస్తాం



ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

నిర్మల్ అర్బన్, జనవరి 6 : షీటీం సేవలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తామని షీటీం ఎస్ఐ సుమాంజలి అన్నారు. ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు సోమవారం నిర్మల్ పట్టణంలోని శ్రీ వశిష్ట డిగ్రీ కళాశాల ఆర్టీసీ బస్టాండ్‌లోని ప్రయాణికులకు, కళాశాలలోని విద్యార్థులకు షీటీం అందిస్తున్న సేవల గురించి వివరించారు. మహిళలను ఆకతాయిలు వేధిస్తే ఫిర్యాదు చేయాలని తెలిపారు. అత్యవసర సమయంలో డయల్ 100, షీటీం 8712659550 నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. సోషల్ మీడియా, సైబర్ క్రైమ్ ఇతర అంశాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ లింగయ్య, పీసీలు రమాదేవి, రాధిక, హోంగార్డు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌వి ప్రచార ఆర్భాటాలే

లక్ష్మణచాంద, జనవరి 8 : సీఎం రేవంత్ రెడ్డిది ప్రచార ఆర్భాటాలేతప్పా.. ప్రజా సంక్షేమంపై ధ్యాస లేదని బీజేపీ పెద్దపెల్లి జిల్లా ఇన్‌చార్జి రావుల రాంనాథ్ పేర్కొన్నారు. సోమవారం వడ్యాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన పేరిట కాలయాపన చేస్తున్నదని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రుణమాఫీ, రైతుబంధు వేస్తానన్న రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి లేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకూ ప్రజల పక్షాన పోరాటం చేస్తామన్నారు. దళితమోర్చా జిల్లా అధ్యక్షుడు రాచకొండ సాగర్, బీజేపీ మండల అధ్యక్షుడు పులాస గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి అల్లూరి రాజు, నాయకులు కోండ్ర మోహన్, మల్లేశ్, నారాయణ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు వీడ్కోలు

కుంటాల, జనవరి 8 : లింబా (కే) ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు శ్రీనివాస్, శంకర్ హజారేను తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మిట్టపల్లి నర్సయ్య, సిబ్బంది, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## పీహెచ్‌డీ అధ్యాపకుడికి సన్మానం

నిర్మల్ చైన్‌గేట్, జనవరి 8 : చరిత్ర విభాగంలో పీహెచ్‌డీ పట్టా సాధించిన భైంసా డిగ్రీ కళాశాల అధ్యాపకుడు కట్కం మురళిని పట్టణంలోని వశిష్ట డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ వీ సత్యనారాయణ గౌడ్, మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఫణీందర్‌రావు, కార్యదర్శి సరోత్తంరెడ్డి, ప్రిన్సిపాల్ అఖిలేశ్ కుమార్ సింగ్, సాదు రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శబరిమలైకి అయ్యప్ప దీక్షాపరులు

సోన్, జనవరి 8 : సోన్ మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి అయ్యప్ప దీక్షాపరులు సోమవారం సాయంత్రం శబరిమలైకి బయల్దేరారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు నరేశ్, చిన్న శ్రీను, ముస్లి శ్రీను, నరేందర్, గంగాధర్, తదితరులు ఉన్నారు.

## మతోన్మాద బీజేపీని అడ్డుకుందాం

నిర్మల్ టౌన్, జనవరి 8 : దేశంలో మతోన్మాద బీజేపీని నిలువరించేందుకు లౌకిక శక్తులన్నీ ఏకమై పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీకి బుద్ధి చెప్పాలని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జ్యోతి అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వం వల్ల పేదలకు ఒరిగిందేమి లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడిఅయ్య, నాయకులు గౌతంకృష్ణ, నూతన్‌కుమార్, సురేశ్, సుజాత, తిరుపతి, లక్ష్మణ్, గంగామణి, ఫసియుద్దీన్, భారతిబాయి తదితరులున్నారు.

## ప్రమాదవశాత్తు కుంటలో పడి ఒకరి మృతి

భైంసాటౌన్, జనవరి 8 : మండలంలోని మాంజ్రి గ్రామానికి చెందిన వినిత్ (27) గ్రామ సమీపంలోని నీటి కుంటలో పడి మృతి చెందినట్లు రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో వినిత్ నీటి కుంటలో ప్రమాదవశాత్తు కాలు జారి పడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భైంసా ఏరియా దవాఖానకు తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## కరపత్రాల ఆవిష్కరణ

నిర్మల్ అర్బన్, జనవరి 8 : ఆధ్యాత్మిక చైతన్య స్ఫూర్తి స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఈనెల 12న జాతీయ యువజన దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని ప్రముఖ వైద్యుడు కృష్ణం రాజు అన్నారు. పట్టణంలోని బంగల్‌పేట్ శివారులో గల రాజశ్యామల ఆలయంలో సోమవారం వ్యసన్ ముక్త్ భారత్ అభియాన్ కరపత్రాలను రాజశ్యామల పీఠం గురువర్యులు శ్రీ శివ రాజయోగి కృష్ణ స్వామి ఆవిష్కరించారు. కత్రోజు అశోక్, కట్టా నర్సింహా చారి, లలిత, రాధ, రవళి ఉన్నారు.

## నేటి నుంచి నాన్ మహారాజ్ జాతర

సారంగాపూర్, జనవరి 8 : మండలంలోని బండారేవు తండాలో మంగళవారం నుంచి 31వ నాన్ మహారాజ్ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 9న ఉదయం 10 గంటలకు గిరిజన సాంప్రదాయం ప్రకారం చుట్టు పక్కల గిరిజన ప్రజలు ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. 10వ తేదీన వాలీబాల్, 11న జూనియర్ కబడ్డీ, 12న సీనియర్ కబడ్డీ, 13న స్లో సైకిల్, 14న కుస్తీ పోటీలు ఉంటాయని తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు అదేరోజున ఎంట్రీ ఫీజు చెల్లించి, పాల్గొనాలని, విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందిస్తామని వెల్లడించారు.

## ఆర్థిక సాయం

ఖానాపూర్ రూరల్, జనవరి 8 : మండలంలోని గోసంపల్లె గ్రామానికి చెందిన కడమంచి రాజేశ్ కొద్ది రోజులుగా క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. నిరుపేద కుటుంబం కావడంతో విషయం తెలుసుకున్న హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం బాధితుడికి రూ.5 వేల ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు వర్దెల్లి మహేశ్, తొంటికూరి మణికంఠ, ఎలుముల శోభన్, శివ తదితరులు పాల్గొన్నారు.